తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

రంగారెడ్డి జిల్లా

పత్రికావార్త **Date:29.08.2026**

రంగారెడ్డి జిల్లాలో 125 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

రంగారెడ్డి జిల్లాలోని 7 ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 125 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జి. శాంతి శ్రీ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆమనగల్–31, చేవెళ్ల–29, హయత్‌నగర్–3, ఇబ్రహీంపట్నం–21, మహేశ్వరం–10, శేరిలింగంపల్లి–5, షాద్‌నగర్–26 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దరఖాస్తుల స్వీకరణ: 31-08-2026 నుంచి 10-09-2026 సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు, అర్హతలు మరియు ఖాళీల వివరాల కోసం http://wdcw.tg.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా సంక్షేమ అధికారి గారు సూచించారు.

29/8/26

జిల్లా సంక్షేమ అధికారి

మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

రంగారెడ్డి జిల్లా.

Scanned with OKEN Scanner

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, రంగారెడ్డి జిల్లా

నెం. 359/ICDS/2026 తేదీ: 29.08.2026

రంగారెడ్డి జిల్లాలోని (7) ఐ.సి.డి.యస్ ప్రాజెక్టుల పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల పోస్టులు భర్తీచేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. వివిద ఖాళీలు మరియు వాటి అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలకోసం https://www.wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించగలరు. ధరఖాస్తులు తేదీ: 31/08/2026 నుండి 10/09/2026 సా. 5.00 గంటల లోపు ఆన్ లైన్ లో మాత్రమే ధరఖాస్తులు స్వీకరించబడును.

క్రమ. సం.	ప్రాజెక్ట్ పేరు	అంగన్వాడీ టీచర్ పోస్టుల ఖాళీలు
1	ఆమనగల్	31
2	చేవెళ్ల	29
3	హయత్ నగర్	3
4	ఇబ్రహీంపట్నం	21
5	మహేశ్వరం	10
6	శేరిలింగంపల్లి	5
7	షాద్ నగర్	26
	Total	**125**

ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయడానికి గానీ, మార్పులు చేయడానికి గాని జిల్లా కలెక్టర్, చైర్మన్, రంగారెడ్డి జిల్లా గారికి పూర్తి అధికారము కలదు.

29/8/2026

జిల్లా సంక్షేమ అధికారి

మ.శి.వి. మరియు వ.వృ.సం. శాఖ, రంగారెడ్డి జిల్లా.

Scanned with OKEN Scanner

తెలంగాణ ప్రభుత్వం

పత్రికలో ప్రచురించవలసిన నోటిఫికేషన్

జిల్లా సంక్షేమాధికారిణి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ

సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం, రంగా రెడ్డి జిల్లా

నోటిఫికేషన్ నెం. 359/ICDS/2026, తేదీ: 29.08.2026

విషయం: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, రంగారెడ్డి జిల్లా 7 ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థినుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేయడం గురించి.

******

రంగారెడ్డి జిల్లాలోని 7 ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు కార్యాలయాల పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థినుల నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు కోరబడుతున్నాయి. వివిధ ఖాళీలు మరియు వాటి అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఈ http://wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలి.

ఖాళీల వివరాలు:

క్రమ. సం.	ప్రాజెక్ట్ పేరు	అంగన్వాడీ టీచర్ పోస్టుల ఖాళీలు
1	ఆమనగల్	31
2	చేవెళ్ల	29
3	హయత్ నగర్	3
4	ఇబ్రహీంపట్నం	21
5	మహేశ్వరం	10
6	శేరిలింగంపల్లి	5
7	షాద్ నగర్	26
	Total	**125**

అంగన్‌వాడీ ఉపాధ్యాయులు (AWTలు) ఖాళీల భర్తీకి మార్గదర్శకాలు:

AWT మరియు AWH ఖాళీలను దశలవారీగా భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మొదటి దశలో అన్ని ప్రాంతాలలో AWT ఖాళీలను భర్తీ చేయాలి.

(ఎ) ఎంపిక కమిటీ:

అంగన్‌వాడీ టీచర్ మరియు అంగన్‌వాడీ సహాయకుల నియామకం కొరకు ఈ క్రింది విధంగా జిల్లా స్థాయి ఎంపిక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది (మహిళా, శిశు అభివృద్ధి & షెడ్యూల్డ్ కులాల శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్. నెం. 37, తేది 29.12.2022 చూడండి).

Scanned with OKEN Scanner

అన్ని ICDS ప్రాజెక్టులు (ITDA ప్రాంతాలు మినహా)

1	జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్	చైర్ పర్సన్
2	సంబంధిత RDO	సభ్యుడు
3	డిఎం&హెచ్ఓ/ఏడీఎం & హెచ్ఓ	సభ్యుడు
4	డిడబ్ల్యుఓ, డబ్ల్యుసిడి&ఎస్సి	కన్వీనర్

(బి) అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు (ఎంపిక ప్రమాణాలు):

- అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు అభ్యర్థి తప్పనిసరిగా స్థానిక మహిళ అయి ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో అయితే సంబంధిత వార్డులోనూ, గ్రామీణ ప్రాంతాల్లో అయితే అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామ పంచాయతీ పరిధిలోనూ నివసిస్తూ ఉండాలి.
- SC/ST ఉప-ప్రణాళిక (Sub-plan) ప్రకారం ST నివాస ప్రాంతం (habitation) కోసం కేటాయించిన అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు కేవలం అదే చిన్న గ్రామం (habitation) లేదా నివాస ప్రాంతానికి చెందిన ST అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- SC/ST ఉప-ప్రణాళిక ప్రకారం SC నివాస ప్రాంతం కోసం కేటాయించిన అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు కేవలం అదే గ్రామ పంచాయతీకి చెందిన SC అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- మున్సిపాలిటీ పరిధి లో అప్లై చేసుకునేవారు అదే వార్డ్ లో నివాసము కలిగిన అభ్యర్థినులు అర్హులు.

(సి) ఎంపికకు వెయిటేజ్

ఎంపిక కోసం వెయిటేజీని ప్రభుత్వం ఈ క్రింది విధంగా తెలియజేసింది (జి.ఓ.ఎం.ఎస్.నెం.6, డబ్ల్యుడి, సిడబ్ల్యు & డిడబ్ల్యు శాఖ, తేదీ 30.03.2026 చూడండి)

పారా మీటర్లు	**మార్కులు**
ఇంటర్మీడియట్/ 12వ తరగతి పరీక్షలో పొందిన మార్కులు	70
వితంతువు	05
అనాథ (జెజె చట్టం, 2015 ప్రకారం)	10
వికలాంగులు (RPWD చట్టం, 2016 ప్రకారం)	05
సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ	10
మొత్తం	**100**

(డి) విద్యార్హత మరియు వయస్సు:

1. అభ్యర్థిని తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లేదా 12 వ తరగతి ఉత్తీర్ణురాలయి ఉండాలి.

2. అభ్యర్థుల కనీస వయస్సు 18 సం.లు నుండి 35 సం.లు లోపు ఉండాలి (తేదీ: 01.07.2026 వరకు 18 సం.లు నిండి ఉండాలి)

ఈ క్రింది తెలుపబడిన వికలాంగులైన అభ్యర్థినులు కూడా Rule of Reservation ప్రకారం ధరఖాస్తు చేసుకోవచ్చు:

1. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.

II. అంధత్వం ఉన్నప్పటికీ (ESCORT) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించుకోగలిగిన వారు.

Scanned with OKEN Scanner

II. కాళ్ళు, చేతులకు సంబందించిన అంగ వైకల్యం కలిగినప్పటికి పూర్వ ప్రాథమిక విద్యను నేర్పుటకు గాని, పిల్లల సంరక్షణ గానీ ఎలాంటి ఆటంకం లేకుండా చేయగలిగినవారు.

ఆన్లైన్లో జతపరచవలసిన ధృవ పత్రాలు (Scanned Copies):

1. పుట్టిన తేది / వయస్సు ధృవీకరణ పత్రం.
2. కుల ధృవీకరణ పత్రం.
3. విద్యార్హత ధృవీకరణ పత్రం (ఇంటర్మీడియట్ / 12 వ తరగతి మార్కుల జాబితా)
4. నివాసస్థల ధృవీకరణ పత్రం.
5. అంగవైకల్యం కలిగిన వారు వైద్యాధికారి ధృవీకరణ పత్రం.
6. వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణ పత్రం.
7. అనాధ అయితే అనాధ సర్టిఫికేట్.
8. స్పోర్ట్స్ సర్టిఫికేట్ (వర్తిస్తే).
9. Ex. Service man సర్టిఫికేట్ (వర్తిస్తే).
10. EWS సర్టిఫికేట్ (వర్తిస్తే).

దరఖాస్తుతో పాటు తగు ధృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారి చేత అటెస్టేషన్ చేయించాలి. తేది: 10.09.2026 సాయంత్రం 5.00 గం.ల లోపు పైన తెలిపిన ఆన్లైన్ లింక్ ద్వారా సమర్పించాలి. ఈ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు పరచడానికి గాని, మార్పులు చేయడానికి గాని జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, రంగారెడ్డి జిల్లా గారికి పూర్తి అధికారము కలదు.

జిల్లా సంక్షేమాధికారి

మ.శి.వి. మరియు వ.వ్య.సం. శాఖ, రంగారెడ్డి జిల్లా.

Scanned with OKEN Scanner